## సన్మానం..



తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వ కంగా కలిశారు. తార్నాకలోని ప్రొఫెసర్ కోదండరాం నివాసానికి వెళ్లిన ఆమె శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి పాల్గొన్నారు.

**- ఉస్మానియా యూనివర్సిటీ**



సేవ్ గర్ల్ చైల్డ్, ముందడుగు ఫౌండేషన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన మహిళా సాధికారత అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా ప్రముఖ న్యాయవాది డాక్టర్ టి.సుభాషిణిని సన్మానించి, మెమెంటో అందజేసిన సినీ సంగీత దర్శకుడు ఆర్పీ.పట్నాయక్, చెంచల్‌గూడ జైల్ సూపరింటెండెంట్ శివకుమార్ **- బన్సీలాల్‌పేట్**

# పూలే ఆలోచనలు.. నేటి తరానికి అవసరం



సింపోజియం ప్రారంభోత్సవానికి హాజరైన అతిథులు, నిర్వాహకులు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 19 : మహాత్మా జ్యోతిరావు పూలే ఆలోచనా విధానాన్ని నేటి తరానికి అందించాల్సిన ఆవశ్యకత ఉందని ఉస్మానియా యూనివర్సిటీలోని జ్యోతిబా పూలే రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ సహకారంతో ' నేషనల్ సింపోజియం కమ్ షార్ట్ టర్మ్ రీసర్చ్ ప్రాజెక్ట్ ప్రజెంటేషన్స్ (2023-24)' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సింపోజియం ప్రారంభోత్సవంలో డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పూలే లోతైన భావజాలాన్ని పరిశోధించడం, ఆధునిక సామాజిక, రాజకీయ రంగాల్లో వాటిని అన్వయించడం, విభిన్న దృక్కోణాలను అన్వేషించేందుకు విద్యార్థులు, యువత, పరిశోధకులు కృషి చేయాలని సూచించారు. సింపోజియం నిర్వహణకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఓయూ యూజీసీ ఎఫైర్స్ డీన్ ప్రొఫెసర్ మల్లేశం, డాక్టర్ అంజులిస్ కురియన్, డాక్టర్ ఖాజా మొహినుద్దీన్, డాక్టర్ సీహెచ్ శృతి, ప్రొఫెసర్ సీహెచ్ శ్రీనివాస్, ప్రొఫెసర్ మంగు, డాక్టర్ సయీదా అజీమున్నీసా, డాక్టర్ ఇందిర, డాక్టర్ బి. అశోక్, డాక్టర్ ఇమ్మాన్యుయల్, డాక్టర్ వంశీధర్, డాక్టర్ సృజన పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలి

మారేడ్‌పల్లి, మార్చి 19 : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్ఎఫ్ఐఆర్, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సికింద్రాబాద్ రైల్ నిలయం ఆవరణలో సమావేశంలో మర్రి రాఘవయ్య మాట్లాడుతూ.. నూతన పెన్షన్ స్కీమ్ రద్దుకై ఎన్ఎఫ్ఐఆర్, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరవధిక సమ్మెకు సంబంధించి అధికారులకు ఇవ్వాల్సిన సమ్మె నోటీసులను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలనే డిమాండ్ పై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో, మార్చి 19న మేనేజ్‌మెంట్‌లకు సమ్మె నోటీసులు అందించాలనుకున్నామన్నారు. అందుకు గాను 2023, నవంబర్‌లో సమ్మె బ్యాలెట్ కూడా నిర్వహించినట్లు తెలిపారు. 2024, మే 1 నుంచి రైల్వేలో నిరవధిక సమ్మె చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ నెల 14వ ఢిల్లీ జరిగనటువంటి జేసీఎం నాయకుల సమావేశంలో ప్రభుత్వ పెన్షన్ సమస్యను పరిష్కరించేందుకు సమయం కోరిందని తెలిపారు. రైల్వే వ్యవస్థ ఒక కీలకమైన వ్యవస్థ అని తొందరపడి రైల్వేలను ప్రైవేటీకరణ, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ చేస్తే రైల్వే కుప్పకూలుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని తెలిపారు. కొవిడ్ సమయంలో 3,500 మంది రైల్వే కార్మికులు చనిపోయారని, వారికి ఇప్పటికి ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం నుంచి అందలేదన్నారు. సమావేశంలో ఎంప్లాయీస్ సంఘ్ నాయకులు ప్రభాకర్ అండ్రూస్, రాజగోపాల్, భరణి భానుప్రసాద్, షేక్ రావుఫ్, నారాయణ, సత్యవాణి, ప్రభురాజ్, ప్రసాద్ పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యాదర్శి మర్రి రాఘవయ్య

### సమస్యలు పరిష్కరించాలని..

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 19 : తాము సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా) ప్రతినిధులు ప్రొఫెసర్ కోదండరాంను కోరారు. తార్నాకలోని ఆయన నివాసంలో ప్రొఫెసర్ కోదండరాంను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీపీఎస్, వేతన బకాయిలు, పదవీ విరమణ వయసు పెంపు వంటి అంశాలు పెండింగ్ ఉన్నాయని గుర్తు చేశారు. ఈ సమస్యలు పరిష్కారమయ్యేందుకు ప్రభుత్వంతో చర్చించాలని విజ్ఞప్తి చేశారు.



ప్రొఫెసర్ కోదండరాంనకు వినతిపత్రం అందజేస్తున్న ఔటా ప్రతినిధులు

## లష్కర్ ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు కృషి



లష్కర్ ప్రత్యేక జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హామీ ఇచ్చినట్లు సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. జిల్లా ఏర్పాటు కోసం చేపట్టిన ఉద్యమానికి మద్దతు కోరుతూ సోమవారం రాత్రి పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దానంను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ యాదవ్, అశోక్ ఉన్నారు. **- సికింద్రాబాద్, మార్చి 19**

సికింద్రాబాద్, మార్చి 19 : మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులను పార్టీలకు అతీతంగా కలసి లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు మద్దతు కోరుతున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలసి జిల్లా సాధన సమితి నాయకులు లష్కర్ జిల్లా సాధన ఆవశ్యకత వివరించారు. సానుకూలంగా స్పందించిన స్పీకర్ జిల్లా ఏర్పాటు అవసరమని సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసినట్లు లష్కర్ జిల్లా సాధన సమితి నాయకులు స్పష్టం చేశారు.

### లష్కర్ జిల్లా సాధన సమితి కమిటీల ఏర్పాటు..

లష్కర్ జిల్లా సాధన సమితి సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా సీతాఫల్ మండి డివిజన్ మేడిబావికి చెందిన కొండల్ వెంకటేశ్వర్‌రావును నియమిస్తూ మంగళవారం జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. నియామక పత్రాన్ని కొండల్‌కు పవన్‌కుమార్ గౌడ్ అందజేశారు.

ఈ సందర్భంగా కొండల్ మాట్లాడుతూ.. లష్కర్ ప్రత్యేక జిల్లా సాధనకు తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన లష్కర్ (సికింద్రాబాద్ ) ప్రత్యేక జిల్లా అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



లష్కర్ జిల్లా సాధన సమితి సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా నియామక పత్రం అందుకుంటున్న కొండల్

## పైపులైన్ నిర్మాణ పనులు పరిశీలన..

అడ్డగుట్ట, మార్చి 19 : అడ్డగుట్ట డివిజన్ తుకారాంగేట్ ఇంద్రాలక్ష్మినగర్‌లో జరుగుతున్న సీవరేజీ పైపులైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. జలమండలి అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి అక్కడ పర్యటించిన కార్పొరేటర్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జలమండలి ఏఈ స్రవంతి, బీఆర్ఎస్ నాయకులు నక్క మధు, సత్తయ్యగౌడ్, మనోహర్, రామస్వామి, వడ్లూరి రవి, మల్లేశ్, అంజమ్మ, శ్రీశైలం, నారాయణ, భిక్షపతి పాల్గొన్నారు.



సీవరేజీ పైపులైన్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్

## అమలు కాని హామీలిచ్చి.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మారేడ్‌పల్లి లోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో ' మీట్ అండ్ గ్రీట్' లో సీనియర్ సిటిజన్స్, కాలనీ వాసులు, వాకర్స్‌తో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్, మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేశ్ పాల్గొన్నారు.

**- మారేడ్‌పల్లి, మార్చి 19**



## కనుల పండువగా కల్యాణోత్సవం



శ్రీ హనుమాన్ ఆలయంలోని శ్రీమదలర్మేల్ మంగా, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల 27వ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం 5 గంటలకు మంగళవాయిద్యాలతో సుప్రభాత సేవ, నిత్యారాధన సేవా కాలం, బాల భోగం, తీర్థ ప్రసాద గోష్టి అనంతరం ఉదయం 8 గంటలకు మూలమంత్ర హోమాలు జరిగాయి. ఉదయం 10 గంటలకు సామూహికంగా దంపతులచే శ్రీవార్ల దివ్య తిరుక్కల్యాణ మహోత్స వాన్ని ఆలయ ముఖ్య అర్చకులు పరాశరం రవీంద్రాచార్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈవో శ్రీనివాస్‌రాజు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

**- అమీర్‌పేట్, మార్చి 19**

## వృయోవృద్ధులకూ.. క్రీడలు అవసరం




అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఏఐఆర్ఆర్ఎఫ్ ప్రతినిధులు

అడ్డగుట్ట, మార్చి 19 : వయోవృద్ధులకూ క్రీడలు, యోగా, వ్యాయామం అవసరమని ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్(ఏఐఆర్ఆర్ఎఫ్) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.శ్రీధర్ అన్నారు. మంగళవారం చిలకలగూడలోని ఏఐఆర్ఆర్ఎఫ్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించడంతో పాటు డివిజన్ కార్యాలయంలో వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిటైర్మెంట్ అనేది జాబ్‌కే పరిమితమని, వయస్సుకు కాదనిన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా, ఉల్లాసంగా జీవితాన్ని గడపాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐఆర్ఆర్ఎఫ్ ప్రతినిధులు యుగేందర్, కె.ఎన్. స్వామి, రాజేందర్ పాల్, కోశాధికారి ఎన్ఆర్సీ రాజు, కృష్ణకుమారి, గిరిజ, బాబు రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సికింద్రాబాద్, మార్చి19 : తెలంగాణ మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌గా నియమితులైన మెట్టు సాయికుమార్‌ను పలువురు గంగపుత్ర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన నివాసానికి సికింద్రాబాద్ గంగపుత్ర సంఘం నాయకులు తరలి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు పూస రాజ్ కుమార్, శివ పాల్గొన్నారు.



### 'పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్లను తొలగించాలి'



ప్రొఫెసర్ రెడ్యానాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 19 : ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ పదవుల్లో కొనసాగుతున్న పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్లు, ఉద్యోగులను తొలగించాలని ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ నాయకులు డిమాండ్ చేశారు. ఓఎస్డీ టు వీసీ ప్రొఫెసర్ రెడ్యానాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ.. పదవీ విరమణ చేసిన ఉద్యోగులను కొనసాగించకూడదని రాష్ట్ర ప్రభుత్వం జనవరి 17న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అర్హులైన ప్రస్తుత ప్రొఫెసర్లను నియమించాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో కలిసి పోరాడుతామన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శ్రీకాంత్, వికాస్ వెంకటేశ్, యుగంధర్, మహేశ్ పాల్గొన్నారు.

### బీర్ బాటిళ్లతో దాడికి పాల్పడిన ముగ్గురికి రిమాండ్

అడ్డగుట్ట, మార్చి 19 : ఓ వ్యక్తిపై బీర్ బాటిళ్లతో దాడికి పాల్పడిన ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. మేడిబావికి చెందిన నర్సింగ్‌రావు టైలర్. ఈ నెల 17న రాత్రి 9 గంటల సమయంలో బయట గొడవ జరుగుతున్నట్లు శబ్దాలు వినబడడంతో బయటకు వచ్చి చూశాడు. బూత్‌బంగ్లా ప్రాంతానికి చెందిన నిఖిల్, ఆలుగడ్డ బావి ప్రాంతానికి చెందిన తరుణ్ కుమార్ , కిందిబస్తీ ప్రాంతానికి చెందిన తునీశ్ ఆ సమయంలో ఇంటి ఎదుటి భవనంపై పార్టీ చేసుకుంటున్నారు. పెద్దగా అరుపులు వినబడడంతో నర్సింగ్‌రావు, స్థానికులు వారిని ప్రశ్నించారు. కోపోద్రిక్తులైన యువకులు నర్సింగ్‌రావుపై బీర్ బాటిళ్లు విసిరారు. దీంతో అతడి తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే బాధితులు చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

## 'షూటింగ్ అనుమతుల్లో అక్రమాలపై విచారణ జరుపాలి'



రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 19: నిజాం కళాశాలలో సినిమా షూటింగ్ అనుమతుల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని బీఆర్ఎస్వీ నాయకులు ఆరోపించారు. అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు.

బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ.. షూటింగ్‌కు సంబంధించిన సమాచారం ఓయూ ఎస్టేట్ సెల్ అధికారుల దగ్గర లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. యూనివర్సిటీ అధికారులకు తెలియకుండా, షూటింగ్‌కు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి, కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు మిథున్, నాగేందర్‌రావు పాల్గొన్నారు.

## రైల్వే ప్రయాణికుల ల్యాప్‌టాప్‌ల చోరీ..

- నిందితుడు అరెస్టు
- 10 ల్యాప్‌టాప్‌లు స్వాధీనం

మారేడ్‌పల్లి, మార్చి 19: రైల్వే ప్రయాణికులను ఎంచుకొని ల్యాప్‌టాప్‌లు చోరీ చేస్తున్న ఓ వ్యక్తిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి 10 ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రైల్వే ఎస్పీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్‌తో కలిసి ఎస్పీ సలీమా కేసు వివరాలను వెల్లడించారు. కర్ణాటక బీజాపూర్‌నకు చెందిన శ్రీశైల్ బోసగి సికింద్రాబాద్ లోని రెజిమెంటల్‌బజార్ శివాజీనగర్‌కు వచ్చి నివాసం ఉంటున్నాడు. శ్రీశైల్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చి రైళ్లు, వెయిటింగ్ హాల్స్ లో ఉన్న ప్రయాణికుల వద్ద ల్యాప్‌టాప్ బ్యాగ్‌లను చోరీలు చేస్తున్నాడు. వాటిని ప్రత్యేక యాప్ ద్వారా అమ్మడంతో వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుండేవాడు. బెంగళూర్, కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్లలో పలు కేసుల్లో అరెస్టు అయ్యాడు. ల్యాప్‌టాప్‌లు పోతున్నాయని బాధితులు ఫిర్యాదు చేయడంతో రైల్వే పోలీసులు సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాలను ఒప్పుకున్నాడు. అతడి వద్ద నుంచి 10 ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సైలు రమేశ్, మజీద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



విలేకర్లకు కేసు వివరాలను వెల్లడిస్తున్న రైల్వే ఎస్పీ సలీమా




ఉస్మానియా యూనివర్సిటీ ఏసీపీ జగన్, సీఐ రాజేందర్‌ను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న, రజక సెల్ స్టేట్ కన్వీనర్ కొన్నె సంపత్, టెంపుల్ సాయి, రాజేశ్, నరేశ్ పాల్గొన్నారు.

**- ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 19**

కంటోన్మెంట్ మూడో వార్డు పరిధిలోని సిఖ్ విలేజ్‌లో నిర్మిస్తున్న దక్షిణ కాళీ దేవాలయాన్ని సీనియర్ నాయకులు శ్రీ గణేశ్ మంగళవారం సందర్శించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యుల మేరకు ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

**- కంటోన్మెంట్, మార్చి 19**






ఎస్సీ కార్పొరేషన్ నూతన చైర్మన్‌గా నియమితులైన నాగరిగారి ప్రీతంను పలువురు సన్మానించారు. కార్యక్రమంలో పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్లు పరికి నర్సింగ్‌రావు, అచ్యుత రమేశ్ బాబు పాల్గొన్నారు.

**- అడ్డగుట్ట, మార్చి 19**

**PUBLIC NOTICE**

This is to inform to the General public that, my client Sri. Muddapuram Satyanarayana Goud S/o. Muddapuram Mallesh Goud, R/o. Plot no. 43, 44 Prashanth colony, Balkampet, Ameerpet, Hyderabad is intended to purchase a house property vide **H.No. SRT-422, with Municipal bearing no. 7-2-643, Admeasuring 150-00 Sq. yards or equivalent to 125.4 Sq. meters, being situated at Industrial Housing Colony, Sanathnagar, Hyderabad, Telangana State-500018.,** from Smt. Manti Sarojani Devi W/o. Late Sri. N. Pushparaju, R/o. H.No. G4, JD Tower, Kothapet, Dilsuknagar, Hyderabad, Telangana State along with Sri. Vadlapati Janardhan Naidu S/o. Late Vadlapati Sankar Naidu, R/o. H.No. 16-83, Flat no. 302, Sri Krishna Enclave, Sri Krishna Nagar Colony, Near Sai Baba Temple, Dilsuknagar, Hyderabad as a consenting party assuring herself that, she is absolute owner of the above said house property which was acquired by her late son namely Naguri Srikiran. The said Naguri Srikiran obtained the above said property vide registered document no. 335 of 2015, dated 22-1-2015, registered at office of joint sub registrar S.R. Nagar, Hyderabad. Believing the said version of Smt. Manti Sarojani Devi my client had entered into Agreement of Sale, dated 13-10-2023 by paying valid part sale consideration. later, when my client asked for registration Smt. Manti Sarojani Devi stated that, originally her son was absolute owner of the above said property and as he died intestate she would obtain legal heir certificate from competent civil court enabling her to execute the registered sale deed in favor of my above said client. Accordingly, she obtained a legal heir certificate from Hon'ble II Additional Junior Civil Judge Rangareddy District, at L.B. Nagar, Hyderabad. declaring herself as only legal heir of her above said late son. Now the said Smt. Manti Sarojani Devi is intended to executed regular sale deed by transfer and conveying the above said property in favor of my client by receiving the balance sale consideration. As such, If any person or persons have got any objection, interest, right or claim over the above said property are hereby requested to file their objections along with all necessary papers, which show their right within **15 days** in the office of the under signed advocate. The subsequent objection shall not be entertained and my client will proceed for getting to be executed regular registered sale deed in favor of my client. Thereafter my client will not be held for any responsible for any claims over the above said property by anybody else.

Sd/- **M/S. M.V. SWAMY & ASSOCIATES,** Advocates
Office at : SRT-733, Sanathnagar, Hyd-500018.**Ph.No. 9346507505**